జగన్ పాలనకు అన్ని వర్గాల ఆదరణ



కడియపులంకలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి వేణు

- చంద్రబాబు మాటలను నమ్మొద్దు
- మంత్రి వేణుగోపాలకృష్ణ

కడియం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చేసి కూటమి నేతల వెన్నులో వణుకు పుడుతోందని మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని కడియ పులంకలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే రూరల్ మండలాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ సహకారంతో ప్రతి గ్రామంలో



18వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి వేణు భార్య వరలక్ష్మి

సచివాలయం, సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. నాడు – నేడు ద్వారా పాఠశాలలను బాగు చేశామన్నారు. ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా రక్షిత తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పనులు జరిగాయన్నారు. నిన్నటి వరకు వలంటీర్లను తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు వారికి జీతాలు పెంచుతామని నమ్మించి మోసం చేయడానికి సిద్ధపడ్డారన్నారు. పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీల అరాచకాలు మళ్లీ మొదలవుతాయన్నారు. సీఎం జగన్ పాలనలో గత ఐదేళ్లలో అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గిరిజాల బాబు, తిరుమలశెట్టి శ్రీను, తాడాల చక్రవర్తి, కొత్తపల్లి శివాజీ, ఈలి గోపాలం, దొంతంశెట్టి వీరభద్రయ్య, కొండపల్లి పట్టియ్య, పాటంశెట్టి సత్యనారాయణ మూర్తి, డాక్టర్ అనసూరి పద్మలత, ఆరేటి వెంకట్రావు, శింగంశెట్టి శ్రీను, కొత్తపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంగా జగన్‌ను మరోసారి గెలిపించుకోవాలి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): సీఎం జగన్ అందించిన సంక్షేమ ఫలాలు మరలా పొందాలంటే ఆయన మరోసారి సీఎం కావాలని వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి వేణుగోపాలకృష్ణ సతీమణి వరలక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆమె 18వ డివిజన్‌లో రాష్ట్ర ఎస్‌సెడ్‌క్యాప్ డైరెక్టర్ అంగాడి సత్యప్రియ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చెల్లుబోయిన వేణు, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజమౌళి, దుంపా చంద్రారెడ్డి, షేక్ ఇమామ్, పడమటి నాగమణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

చంద్రబాబువి బూటకపు హామీలు



నగరంలో మహిళను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎంపీ భరత్‌రామ్

- జగన్ పాలనలో అందరి సంక్షేమం
- ఎంపీ భరత్‌రామ్ ఎన్నికల ప్రచారం

రాజమహేంద్రవరం సిటీ: ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అలవాటేనని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆయన శుక్రవారం నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నోరు విప్పితే అన్నీ పచ్చి అబద్ధాలేనన్నారు. 2014 ఎన్నికల హామీలలో ఎన్నో వాగ్దానాలిచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటన్నింటినీ గాలి కొదిలేశారన్నారు. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామని చెప్పిన చంద్రబాబు.. ఎంతమందికి వేశారో కూడా తెలియదన్నారు. 2019లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్ రెడ్డి రైతులు, డ్వాక్రా మహిళల రుణమాఫీని నాలుగు దఫాలుగా చేశారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ జగనన్న అంటే ఒక నమ్మకం, ఒక భరోసా, ఒక నిజాయితీ అన్నారు. అంబేడ్కర్ కలలు కన్న సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలన్నారు. నగరంలో ఎంపీగా తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ అభివృద్ధికి మరింత వేగంగా పరుగులు పెట్టాలంటే తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.

పేదల ముంగిటకే ప్రభుత్వ పథకాలు



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం రూరల్: సీఎం జగన్ ప్రభుత్వంలో ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలు చేరుతున్నాయని వైఎస్సార్ సీపీ రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం బాలాజీపేట సెంటర్‌లోని గొందేశి మెన్షన్‌లో ప్రముఖ న్యాయవాది, వైఎస్సార్ సీపీ నాయకుడు గొందేశి శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగన్ 58 నెలల కాలంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. రాబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా మంత్రి వేణుగోపాలకృష్ణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, ఎలుగొండలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

ధవళేశ్వరం: బీజేపీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం ధవళేశ్వరంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి ఆమె ర్యాలీలో పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో తమకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాజమహేంద్రవరం సిటీ: రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు విజయవాడ సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ ఆనంద్ కట్టా తెలిపారు. రాజమహేంద్రవరం కేంద్రంగా స్నేహ హస్తం పేరుతో రైల్వే ఇన్‌స్టిట్యూట్, మెమోకార్ షెడ్‌లలో గ్రీవెన్స్ నిర్వహించి ఉద్యోగుల నుంచి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఏపీఓ అనిరుథ్, ఏడీఈఈ ప్రసాద్, ఎస్ఎస్ఈ రత్తయ్య, సీటీఐ చంద్రమౌళి పాల్గొన్నారు.

అనుమానిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా

మధురపూడి: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అనుమానిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు కోరుకొండ సర్కిల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ బంగారు రాజు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నిర్మానుష్య ప్రదేశాలు, పాడుపడిన భవనాలు నేరాలకు నిలయంగా ఉంటాయన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ఎన్నికలకు ఆటంకం లేకుండా చూడటానికి ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సర్కిల్ పరిధిలోని 50 మంది పాత నేరస్తులను బైండోవర్ చేశామన్నారు. సారా నిర్మూలనలో భాగంగా 50 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశామని, వారి నుంచి 875 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అలాగే 6,500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు.

సాయుధ బలగాలతో ఎస్పీ కవాతు



చాగల్లులో కవాతు చేస్తున్న సాయుధ బలగాలు, పోలీసులు

కంబాలచెరువు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ శుక్రవారం కవాతు నిర్వహించారు. జిల్లాలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా, ఓటర్లలో ధైర్యం నింపి, వారిని చైతన్యవంతులను చేసేందుకు ప్రతిరోజు కవాతు, అవగాహన కార్యక్రమాలు, పీస్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల్లోని భయాందోళనలను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటును వారు స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసుశాఖ పనిచేస్తుందన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ‘పలుకు’ ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో గంటా కనకదుర్గ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక ఐటీసీఎల్ కాలనీ ఆవరణలోని మా సంకల్పమ్ సరీ్వస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలుకు బధిరుల ఆశ్రమం పాఠశాల విద్యార్థులు ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను చాటారు. పదో తరగతిలో 400 మార్కులకు గాను గొంతెన చిట్టేశ్వరి 286, గుత్తుల ఉదయ్ కిరణ్ 284, గంజి శివరాం సాయి 284, వినేష్ రెడ్డి 278, మద్రా రాజు 259, ఇల్లా నాగ ప్రసన్న 252, మేడిశెట్టి పావని 244 మార్కులు సాధించారు. సింగిల్ సిట్టింగ్ ఇంటర్‌లో 400 మార్కులకు ఆవాల మణిబాబు 295, చెల్లుబోయిన నాగ దుర్గాప్రసాద్ 271, గుడివాడ మౌనిక 255, పల్లా ప్రశాంతి 244, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 300 మార్కులకు గాను పోలిన రామ సుధీర్ 238, మేడపాటి వేదాద్రి 238 మార్కులు సాధించారు. పరీక్షలో తమ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని సంస్థ నిర్వాహకులు గంటా కనకదుర్గ తెలిపారు.

రూరల్‌లో ఏడు నామినేషన్ల ఆమోదం



నామినేషన్లను పరిశీలిస్తున్న జేసీ తేజ్ భరత్, అబ్జర్వర్ సుబ్రహ్మణ్యం

రాజమహేంద్రవరం రూరల్: అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆయా అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించి సక్రమంగా ఉన్న ఏడు నామినేషన్లను ఆమోదించినట్టు జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎన్.తేజ్ భరత్ శుక్రవారం తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా లేని ఏడు నామినేషన్లనలు తిరస్కరించామన్నారు. ఈ ప్రక్రియను అబ్జర్వర్ కె.సుబ్రమణ్యం పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ కొండపల్లి సూరిబాబు (బీఎస్పీ), గోపాలకృష్ణ చెల్లుబోయిన(వైఎస్సార్ సీపీ), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (టిడీపీ), బాలేపల్లి మురళీధర్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), దుగ్గిరాల శ్రీదేవి (భారత చైతన్య యువజన పార్టీ), మన్నవ రఘురామ్ (జైభారత్ నేషనల్ పార్టీ), చింతలపాటి పవన్ కుమార్ (స్వతంత్ర్య)ల నామినేషన్లను ఆమోదించామన్నారు.

పారదర్శకంగా నామినేషన్ల పరిశీలన



సమావేశంలో పాల్గొన్న బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ దినేష్‌కుమార్

రాజమహేంద్రవరం సిటీ: నామినేషన్ పత్రాలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పరిశీలించాలని పార్లమెంట్ సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం ఆదేశాలిచ్చారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల సమక్షంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్, సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.దినేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నామినేషన్ తిరస్కృతికి సంబంధించి సహేతుకమైన కారణాలను అభ్యర్థికి వివరించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ తీరును సూక్ష్మంగా పరిశీలించడానికి ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్‌లో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకూ మే 12వ తేదీ వరకూ అందుబాటులో ఉంటానన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులనైనా నేరుగా లేదా 89779 35105 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. దినేష్‌కుమార్ మాట్లాడుతూ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 13 మంది అభ్యర్థుల ద్వారా 21 నామినేషన్లు స్వీకరించామన్నారు. పరిశీలన అనంతరం వేలిగట్ల సుబ్రహ్మణ్యం (భారతీయ చైతన్య), మార్గాని నాగేశ్వరరావు (వైఎస్సార్ సీపీ) నామినేషన్లను తిరస్కరించినట్టు తెలిపారు. నామినేషన్లు ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలతో ముగుస్తుందన్నారు.

సార్వత్రిక ఎన్నికలలో విజయం మనదే

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- కడియంలో ఆత్మీయ సమావేశం



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి వేణుగోపాలకృష్ణ

కడియం: సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని మంత్రి, ఆ పార్టీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. తాడాల చక్రవర్తి ఆధ్వర్యంలో కడియం మండలంలోని ముఖ్య నాయకులతో శుక్రవారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.అనంతరం పెద్ద ఎత్తున పార్టీలో చేరిన వారికి మంత్రి వేణు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అందించిన సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రెండు వేల పరిశ్రమలు, నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటిలో 1.90 లక్షలు ప్రభుత్వ ఉద్యోగాలు కాగా మిగిలినవి ప్రైవేట్ ఉద్యోగాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి లేరని అన్నారు. పేదరికాన్ని తగ్గించి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకోవాలన్నారు. ఆత్మీయ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, గిరజాల బాబు, గొందేశి శ్రీనివాసులురెడ్డి, బాక్సు ప్రసాద్, కొత్తపల్లి శివాజీ, దొంతంశెట్టి వీరభద్రయ్య, తిరుమలశెట్టి శ్రీను, వెలుగుబంటి అచ్చుత రామ్, అన్నందేవుల దుర్గ రావు, శింగంశెట్టి శ్రీను, అనసూరి పద్మలత, తిరుమలశెట్టి వాసు, ఆకుల వెంకన్న, తాటికొండ విష్ణు పాల్గొన్నారు. అంతకు ముందు బుర్రిలంకలో మంత్రి వేణు విస్తృత ప్రచారం చేశారు.

గోదావరి తీరంలో పతకాల పరవళ్లు

- క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులు
- రాష్ట్ర, జాతీయ పోటీల్లో ప్రతిభ



రోప్ స్కిప్పింగ్‌లో వెండి పతకం సాధించిన యామినీ దేవిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాఘవకుమారి

ప్రకాశం నగర్: సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. వివిధ పోటీలలో పతకాలు సాధించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాజమహేంద్రవరం ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తి చేస్తున్నారు. తిరుపతిలో ఇటీవల జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్కేటింగ్ టోర్నమెంట్‌లో దానవాయిపేట గాంధీ పార్కు స్కేటింగ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. వీరిలో అండర్ –11 ఇన్‌లైన్ బాలుర విభాగంలో కార్తీక్ బ్రాంజ్ మెడల్, అండర్ – 14 ఇన్‌లైన్ బాలికల విభాగంలో కె.భవ్యశ్రీ మూడు బంగారు పతకాలు, అండర్ – 14 బాలుర విభాగంలో జి.శ్రీవత్సవ్, నాలుగు వెండి పతకాలు, ఒక బ్రాంజ్ పతకం, అండర్ – 17 బాలికల విభాగంలో ఎండీ ముదుసరున్నీసా ఒక వెండి, ఒక బ్రాంజ్ పతకం సాధించింది. వీరిలో అండర్ – 14 బాలికల విభాగంలో కె.భవ్యశ్రీ, బాలుర విభాగంలో జి.శ్రీవీరవత్సవ్, అండర్ –17 విభాగంలో ఎండీ ముదుసరున్నీసా మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో భవ్యశ్రీ అండర్ –14 బాలికల విభాగంలో కాంస్య పతకం సాధించింది.

రోప్ స్కిప్పింగ్‌లో వెండి పతకం

భోపాల్‌లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రోప్ స్కిప్పింగ్ జాతీయ స్థాయి చాంపియన్‌షిప్ పోటీలలో కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలకు చెందిన విద్యార్థిని ఎ.యామినీ దేవి వెండి పతకం సాధించింది. భీమవరం డీఎన్ఆర్ కాలేజీలో నిర్వహించిన ఇంటర్ కొలాజియేట్ రోప్ స్కిప్పింగ్ సింగిల్ టచ్ పోటీల్లో ఎం.నాగదేవి, ఏ.యామినీదేవి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వగా, యామినీ దేవి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆ విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ పి.రాఘవ కుమారి అభినందించారు.

శిక్షణతో మంచి ఫలితాలు

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో ఏటా వేసవి క్రీడా శిక్షణ తరగతులను జరుగుతున్నాయి. మే ఒకటి నుంచి 31వ తేదీ వరకూ దాదాపు నెల రోజుల పాటు వివిధ క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. వీటితో పాటు స్కూల్ గేమ్స్ నిర్వహించిన ప్రభుత్వం, ఆడుదాం ఆంధ్ర పేరుతో మరో క్రీడా పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసింది. క్రీడాకారులకు ఆయా క్రీడలకు సంబంధించిన సామగ్రిని అందజేయడంతో పాటు వారికి కావాల్సిన అల్పాహారం, భోజన వసతులను ప్రభుత్వమే కల్పించింది. క్రీడా అభ్యున్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషి చేస్తున్న శిక్షకులు, క్రీడాకారులు అభినందిస్తున్నారు.

క్లుప్తంగా

ఆత్మీయ సమావేశానికి తరలిరండి



మాట్లాడుతున్న రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు

ప్రకాశం నగర్: నగరంలో ఈనెల 30వ తేదీన నిర్వహించే విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి సంఘీయులందరూ తరలిరావాలని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం కోటగుమ్మం సమీపంలోని శ్రీగౌరీ విలాస్ విశ్వ బ్రాహ్మణ సత్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రౌతు సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ కళానైపుణ్యానికి విశ్వబ్రాహ్మణ సంఘీయులు చిరునామాగా నిలుస్తారన్నారు. సమావేశానికి రాజమండ్రి అర్బన్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్కోజు వీరభద్రరావు అధ్యక్షత వహించగా, నగర వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, విశ్వబ్రాహ్మణ సంఘ కార్యదర్శి అములోజు శివప్రసాద్, అనుపోజు వెంకటరమణ, ముసినాడ సాగర్, కొమ్మోజు రాధాకృష్ణ, కొమ్మోజు దుర్గారావు, రత్నం, గోపి పాల్గొన్నారు.

నూతన వైశ్య హాస్టల్ ప్రారంభోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న శివరామ సుబ్రహ్మణ్యం దంపతులు

సీటీఆర్ఐ: స్థానిక సెంట్రల్ జైల్ రోడ్డులో శ్రీఘాకోళ్లపు సుబ్బారావు, నాగరత్నం పేరిట నిర్మించిన వైశ్య హాస్టల్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. అనంతరం సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. హాస్టల్ గౌరవ అధ్యక్షుడు శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సుమారు 1640 గజాల విస్తీర్ణంలో, 60 గదులతో ఈ భవనాన్ని అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించారన్నారు. కార్యక్రమంలో వైశ్య హాస్టల్ అధ్యక్షుడు కోట్ల కనకేశ్వరరావు, కార్యదర్శి సత్యవరపు సత్యనారాయణమూర్తి, కోశాధికారి మండవల్లి శివ, సత్యవరపు గోకుల మురళీ, శీఘాకొల్లి సీతారామాంజనేయులు, తీగల రాజా పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల చలివేంద్రం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎల్ఐసీ మేనేజర్ సంధ్యారాణి

రాజమహేంద్రవరం రూరల్: స్థానిక మోరంపూడి జీవిత బీమా డివిజనల్ కార్యాలయం ముందు ఎల్ఐసీ ఉద్యోగులు, స్వర్ణాంధ్ర సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్, మజ్జిగ చలివేంద్రాన్ని ఎల్ఐసీ రాజమండ్రి డివిజన్ నూతన సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి ప్రారంభించారు. వేసవిలో దాహార్తిని తీర్చేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆమెకు మహిళా ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్, నూతన మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ, సీనియర్ మేనేజర్లు కళ్యాణ్, శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిశీలన

కడియం: వేమగిరి గ్రామంలో పోలింగ్ స్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ సందర్శించారు. రాజమహేంద్రవరం అధికారిక పర్యటనకు వచ్చిన ఆయన జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి వేమగిరి రైతుభరోసా కేంద్రంలోని పోలింగ్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట జిల్లా అడిషనల్ ఎస్పీ అనిల్ కుమార్, సౌత్‌జోన్ డీఎస్పీ ఎం.అంబికా ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ తులసీధర్ ఉన్నారు.

ఫుట్‌బాల్ శిక్షణ ప్రారంభం

ప్రకాశం నగర్: వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎబిల్ రాజబాబు అన్నారు. ఎస్‌కేవీటీ కళాశాల మైదానంలో శుక్రవారం ఫుట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా చీఫ్ కోచ్ శేషగిరి, సిరా గంగాధరరావు, పీఏ కిషోర్ బాబు పాల్గొన్నారు.

బైబిలు మిషన్ సభలు

కడియం: జేగురుపాడులోని జగనన్న కాలనీలో సీహెచ్ రత్నదీప్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరిగిన బైబిలు మిషన్ సభలు శుక్రవారంతో ముగిశాయి. బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు యోషయా, బాబుదేవదాసు, డి.రత్నరాజు, ఎం.సంతోష్ కుమార్ వాక్యసందేశాలను అందించారు. సభలకు వచ్చిన క్రైస్తవులకు సీహెచ్ రత్నదీప్, శ్రీవల్లి, బైబిల్ మిషన్ సంఘ సభ్యులు భోజనం ఏర్పాట్లు చేశారు.

సినిమాలు



శ్యామల	: గీతాంజలి మళ్లీ వచ్చింది
సూర్యమినీ	: ఘోస్ట్ బస్టర్స్
సూర్యప్యాలెస్	: గాడ్జిల్లా అండ్ కాంగ్, అభిగెయిల్
స్వామి	: ది ఫ్యామిలీస్టార్
శివజ్యోతి	: లవ్‌గురు
అనుశ్రీ	: మంజుమ్మల్ బాయ్స్
రాజా	: బడేమియా చోటేమియా
ఊర్వశి	: రత్నం
రంభ	: ఓం భీమ్‌బుష్
మేనక	: టినెంట్
అప్సర	: టిల్లు స్క్వేర్
కుమారి	: టిల్లు స్క్వేర్
నామవరం వీఎస్ మహల్	: రత్నం
ధవళేశ్వరం మురళీకృష్ణ	: గాడ్జిల్లాఅండ్‌కాంగ్
కడియం వెంకటసూర్య	: రత్నం